విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు,గురువారం 24, నవంబర్ 2022

బీజేపీ,వైసీపీ హయాంలో అబలల మాన ప్రాణాలకు రక్షణ కరువు

నిర్భయ, దిశ చట్టాలు తూతూమంత్రమేనా
ఢిల్లీలో మహిళ ఊచకోతకు ఎవరు బాధ్యులు
నమ్మి ఓటేస్తే ప్రాణాలు తీస్తారా
సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్

విశాలాంధ్ర-అనంతపురం అర్బన్: కేంద్రంలో బీజేపీ రాష్ట్రంలో వైసీపీ అధికారంలోకి వచ్చాక మహిళలపై అత్యాచారాలు, హత్యలు విపరీతంగా పెరిగాయని జిల్లా కార్యదర్శి జాఫర్ అన్నారు. ఇటీవల ఢిల్లీలో శ్రద్ధ అనే అమ్మాయిని ఆఫ్తాబ్ అనే వ్యక్తి విచక్షణా రహితంగా ముక్కలు ముక్కలుగా నరికి హత్య చేసిన విషయం తెలిసిందే.ఈ అమానుష దాడి పై సీపీఐ జాఫర్ తీవ్రంగా స్పందించారు. ఈ మేరకు బుధవారం జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ నీలం రాజశేఖర రెడ్డి భవన్ లో ఆయన విలేకర్ల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జాఫర్ మాట్లాడుతూ బీజేపీ వైసీపీ నేతల మోసపూరిత మాటలు నమ్మి ఓటేసిన పాపానికి అబలల మాన ప్రాణాలకు రక్షణ లేకుండా పోయిందని మండి పడ్డారు.ఢిల్లీ నడిబొడ్డున శ్రద్ధ అనే అమ్మాయిని ఆఫ్తాబ్ అనే కిరాతకుడు ముక్కలు ముక్కలుగా నరకడంతో కేంద్రంలో నిర్భయ, రాష్ట్రంలో దిశ చట్టాలపై ప్రజలకు నమ్మకం పోయిందన్నారు.శ్రద్ధ ను అతి దారుణంగా హత్య చేసిన ఆఫ్తాబ్ ను ప్రజా కోర్టులో ఉరి తీయాలని డిమాండ్ చేశారు.మహిళల మాన ప్రాణాలను కాపాడటానికి చట్టాలు ప్రవేశ పెట్టారేగాని వాటిని అమలు చేసిన దాఖలాలు లేవని అసహనం వ్యక్తం చేశారు.చదువు, ఉద్యోగాల కోసం ఇంటినుండి బయటికి వెళ్ళిన యువతులు, మహిళలు తిరిగి కనిపించడం లేదని విచారం వ్యక్తంచేశారు.బేటి పడావో బేటి బచావో అంటూ ప్రధాని మోదీ ఊకదంపుడు ప్రసంగాలతో దేశ మహిళలను నిలువునా మోసం చేస్తున్నాడని ఏకరువు పెట్టారు. బీహార్ రాష్ట్రంలో 13 ఏళ్ళ అమ్మాయిని ఇంటివద్ద నుండి బలవంతంగా ఎత్తుకుపోయి సామూహిక మానభంగం చేసినా పట్టించుకునే వారే లేరని ఆగ్రహం వ్యక్తం చేశారు. బిజెపి ప్రభుత్వ హయాంలో మహిళలపై మానవ మృగాలు విరుచుకు పడుతున్నాయని ఈ దుర్మార్గపు చర్యలను సీపీఐ తీవ్రంగా వ్యతిరేకిస్తోందని ఏకరువు పెట్టారు. స్త్రీ లేకపోతే సృష్టి లేదని అలాంటి మహిళలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుని మీద వుందన్నారు. మహిళలపై విచక్షణా రహితంగా ప్రవర్తిస్తున్న మానవ మృగాలపై నేటి ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకోవాలని చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.

పత్తి పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

విశాలాంధ్ర-యాడికి: పెద్దవడుగూరు మండలంలోని పత్తి పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి కి బుధవారం సిపిఐ మండల కార్యదర్శి వెంకటరాముడు యాదవ్ ఆధ్వర్యంలో సిపిఐ నాయకులతో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వెంకటరాముడు యాదవ్ మాట్లాడుతూ పెద్దవడుగూరు మండల వ్యాప్తంగా ఎక్కువమంది రైతులు పత్తి పంట సాగు చేసి చాలా నష్టపోయారు. అన్నారు దాదాపు ఎకరానికి ఒక్కొక్క రైతుకు 50వేల రూపాయల వరకు ఖర్చు అయిందన్నారు. నకిలీ విత్తనాల వలన పత్తికి పురుగుపడి కొంతమంది రైతులకు ఎకరాకి రెండు మూడు క్వింటాళ్లు మరి కొంతమంది. కావున పత్తి పంట పెట్టిన ప్రతి రైతుకు ఎకరానికి 40 వేల రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని అదేవిధంగా ఇంతకుముందు ఇన్సూరెన్స్ ఇన్పుట్ సబ్సిడీ రాని రైతులకు వెంటనే ఇవ్వాలని కోరారు. అనంతరం రైతుల సమస్యలు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు నారాయణ, లింగన్న, శ్రీనివాసులు, రంగనాయకులు, సుధాకర్ గౌడ్, ముత్యాల రెడ్డి, మండల సహాయ కార్యదర్శి రంగస్వామి, అల్లా బకాష్, మల్లికార్జున, కండ్ల గూడూరు షేక్షావలి, విరుపాపురం ఆది, ఆదినారాయణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

కళాకారులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

విశాలాంధ్ర-కూడేరు: సిపిఐ రాయలసీమ కోఆర్డినేషన్ కమిటీ ఆధ్వర్యంలో కళాకారులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని బుధవారం తాహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల తాహసిల్దార్‌కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ తాలూకా కార్యదర్శి మల్లికార్జున, రాయలసీమ కోఆర్డినేషన్ కమిటీ అనంతపురం జిల్లా అధ్యక్షులు సి. శివానంద మాట్లాడుతూ కళాకారుల సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు పోరాడతామని తెలియజేయడం జరిగింది. మండలం రాయలసీమ కోఆర్డినేషన్ కమిటీ ప్రధాన కార్యదర్శి మల రాయుడు, రాయలసీమ కోఆర్డినేషన్ కమిటీ మహిళా కన్వీనర్ మణిరత్నం, కూడేరు మండలం కమిటీ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఏఐవైఎఫ్ నూతన కమిటీ ఎన్నిక

విశాలాంధ్ర-రాయదుర్గం: పట్టణంలోని ఏపీ ఎన్జీవో భవనంలో జిల్లా ఉపాధ్యక్షులు తిలక్ యాదవ్ ఆధ్వర్యంలో ఏఐవైఎఫ్ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. మండల అధ్యక్షులు విష్ణు, మండల ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్, మండల కోశాధికారి అభి, మండల ఉపాధ్యక్షులు కార్యదర్శులు చందు, వీరేష్ బాబు, నిఖిల్, నవీన్, లోకేష్, భరత్, మల్లేష్, అభిషేక్, కుబేర్, వంశి, నాగా, తిప్పేస్వామి, విష్ణు నవీన్ 22 మంది కమిటీ సభ్యులతో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాలూకా అధ్యక్షుడు అంజి, కనేకల్ మండలం ప్రధాన కార్యదర్శి శాంత్ రాజ్, విద్యార్థి యువజన సంఘాల, ఏఐఎస్ఎఫ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

శాంతిభద్రతల పరిరక్షణకు చర్యలు చేపట్టాలి

విశాలాంధ్ర- రాప్తాడు: శాంతిభద్రతల పరిరక్షణ విషయంలో గట్టి చర్యలు తీసుకోవాలని ఎస్పీ పక్కీరప్ప సూచించారు. బుధవారం రాప్తాడు పోలీసు స్టేషనును ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. పోలీసు స్టేషన్ పరిధిలోని గ్రామాల్లోని తాజా పరిస్థితులపై ఆరా తీశారు. జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాల కట్టడికి కృషి చేయాలన్నారు. ఇటుకలపల్లి సి.ఐ మోహన్, రాప్తాడు ఎస్సై రాఘవరెడ్డి పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో మహిళా మృతి

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: మండలం దర్గాహొన్నూరు గ్రామానికి చెందిన బోయ వాణి (25) అనే మహిళా రైతు విద్యుదాఘాతంలో మృతి చెందిన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల మేరకు దర్గాహొన్నూరు గ్రామానికి చెందిన బోయ ఓబులేసు అనే వ్యక్తికి విడపనకల్లు మండలం హావళిగి గ్రామానికి చెందిన వాణీ (25)తో 6 నెలల క్రితం వివాహం అయ్యింది. ఓబులేసు తనకున్న మూడు ఎకరాల భూమిలో మొక్కజొన్న, కంది పంట సాగుశాడు. బుధవారం ఉదయం ఓబులేసు తల్లి వన్నూరమ్మతో పాటు అతని భార్య వాణి తమ పొలానికి వెళ్లారు. కంది పంటకు పురుగుల మందు పిచికారి చేసేందుకు నీరు అవసరమై భార్య వాణ్ణి నీ వ్యవసాయ మోటార్ ఆన్ చేయమని చెప్పి పంపించాడు. మహిళా రైతు వాణీ స్టార్టర్ బాక్స్ వద్దకు వెళ్లి ఆన్ చేయడంతో స్టార్టర్ బాక్సు విద్యుత్ సప్లై రావడంతో విద్యుత్ షాకు గురై అక్కడికక్కడే మృతి చెందింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సచివాలయం తనిఖీ

విశాలాంధ్ర-తాడిపత్రి: పెద్దపప్పూరు మండల కేంద్రంలోని పెద్దపప్పూర్-టు సచివాలయాన్ని బుధవారం ఎంపీడీవో రామకృష్ణ ఆకస్మిక తనిఖీ చేశారు. సచివాలయ సిబ్బంది హాజరు రిజిస్టర్ను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది విధి నిర్వహణలో సమయపాలన పాటించి బాధ్యతాయుతంగా విధి నిర్వహణ నిర్వర్తించాలన్నారు. అనంతరం నిర్మాణంలో ఉన్న ఆర్బికేలను హెల్త్ సెంటర్లను సచివాలయాలను పరిశీలించారు.

విజేతలకు బహుమతులు అందజేత

విశాలాంధ్ర-విడపనకల్లు: మండల కేంద్రంలోని శ్రీ సుంకలమ్మ దేవి శ్రీ దేవమ్మ దేవి ఏడవ ముత్యాల పల్లకి ఉత్సవం సందర్భంగా మండల కేంద్రంలో బుధవారం కబడ్డీ పోటీలను నిర్వహించారు. ఈ కబడ్డీ పోటీలో విజయం సాధించిన వారికి స్థానిక ఎస్సై సురేష్ బాబు విజేతలు బహుమతులు అందజేశారు. పాల్తూరు శీన రూ.10,000, పాల్తూరు జాయిన్ రూ.5,000, హవళిగి రూ.3,000 సిద్దార్థ మున్నా ఆధ్వర్యంలో పోటీలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆర్గనైజింగ్ సభ్యులు రఘు, రవితేజ, సురేంద్ర, అభి రూపనంద మరియు తదితరులు పాల్గొన్నారు.

లోకేష్‌ను కలిసిన కౌన్సిలర్ మల్లికార్జున

విశాలాంధ్ర-తాడిపత్రి: పట్టణంలోని 30వార్డు కౌన్సిలర్, ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి మల్లికార్జున బుధవారము టిడిపి రాష్ట్ర కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ తాడపత్రి నియోజకవర్గంలో పోలీసు ఉన్నతాధికారి డిఎస్పి పక్షపాత ధోరణిగా వ్యవ హరిస్తున్నాడు అన్నారు. అధికార పార్టీ నాయకుల దౌర్జన్యాలను లోకేష్ బాబుకి వివరించానన్నారు. అదేవిధంగా తాడిపత్రి టిడిపి కౌన్సిలర్ల పై వైసిపి నాయకుల దాడులను, అక్రమంగా బనాయించిన కేసుల గురించి తెలియజేశారు. జెసి. ప్రభాకర్ రెడ్డి నాయకత్వంలో టిడిపి నాయకులు భయపడటం లేదని, వైసిపి వాళ్ళ దౌర్జన్యాలకు ఎప్పటికప్పుడు అడ్డుపడుతూ న్యాయ పరంగా పోరాటం చేస్తూ న్నామని తెలియజేశానని తెలిపారు.

రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: ఆరుగాలం శ్రమించి లక్షల రూపాయలు పెట్టుబడులు పెట్టి చేతికందాల్సిన పంట దక్కకుండా పోవడంతో అనేక మంది అన్నదాతలు దిక్కు తోచని స్థితిలో పడ్డారని ఏపి రైతు సంఘం జిల్లా కర్యనర్వాహక అద్యక్షుడు మల్లికార్జున పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం జిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయం ఎదుట రైతు సంఘం నాయకులు, వివిధ గ్రామాల రైతులతో కలసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లికార్జున మాట్లాడుతూ జిల్లాలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వరి, పప్పుశనగ,పత్తి,వేరుశెనగ తోపాటు బొప్పాయి,దానిమ్మ, అరటి,చీని తదితర ఉద్యాన పంటలు మిరప,టమోటా ఇతర కూరగాయల పంటలు పూర్తిగా దెబ్బ తిన్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. ఇలాంటి పరిస్థితుల్లో పంటనష్టపోయిన ప్రతిరైతును అన్ని విధాలా ఆదుకోవాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం పై వుందన్నారు. జిల్లాలో పంటనష్టపోయిన రైతులందరికీ ప్రభుత్వం వెంటనే పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.జిల్లాలో 12 వేలఎకరాల్లో రైతులు పంటలు నష్టపోయినట్లు ప్రత్యక్షంగా కనబడుతోందని అయితే కేవలం 9వేల ఎకరాల్లో మాత్రమే పంట నష్టపోయినట్లు వ్యవసాయ అధికారులు తప్పుడు లెక్కలు చూపించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం బీసీలకు 10 ఎకరాల భూమికి 90 శాతం సబ్సిడీ ఇచ్చిందని అయితే వైసీపీ ప్రభుత్వం దాన్ని ఐదు ఎకరాలకు కుదించడం బాధాకరమన్నారు. సబ్సిడీ మంజూరులో రాష్ట్ర ప్రభుత్వం బిసి, ఎస్సీ ,ఎస్టీ లకు అన్యాయం చేస్తోందన్నారు.జిల్లాలో పంట నష్ట పోయిన రైతులను ఆర్థికంగా ఆదుకోవాలని,డ్రిప్పు పరికరాల పై 12 శాతం జీఎస్టీని మినహాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .లేనిపక్షంలో అన్ని రాజకీయ పార్టీలు,రైతు సంఘాల నాయకులు, కార్యకర్తలతో కలసి ఉద్యమిస్తామని హెచ్చరించారు.అనంతరం ఆర్డిఓ మధుసూదన్ కు వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో సీపీఐ రాప్తాడు నియోజకవర్గ కార్యదర్శి నాయకులు రామకృష్ణ, రైతు సంఘం నాయకులు వెంకటనారాయణ,రమేష్,రాజు,నాగభూషణం,వేణుగోపాల్ పాల్గొన్నారు.

అనంతపురం వైద్యం: ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో, జిల్లా పిలుపు మేరకు,ఆత్మకూరు మండలం,సమితి అద్వర్యములో , రైతు సంఘం

నాయకులు సనప నీళ్లపాల రామకృష్ణ,, బండారు శివ బుధవారం రైతులు, బి రామాంజనేయులు, ముత్యాలప్ప, గోవిందు, నల్లప్ప, నల్లమ్మ, లక్ష్మీదేవి,గోపాల్ నాయక్, నరసింహులు, తాతయ్య, దిలీప్, రాముడు, మస్తాన్, నాగరాజు, డిప్యూటీ తాసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు

కూడేరు: రైతులు పంటలు సాగుజేసి నష్టపోయిన వారికి ఇన్ పుట్ సబ్సిడీ, ఇన్సూరెన్స్ అందించాలని బుధవారం ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో తాహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బి.గోపాల్, జిల్లా కమిటీ సభ్యులు పెరుగుసంగప్ప, సిపిఐ తాలూకా కార్యదర్శి మల్లికార్జున సిపిఐ తాలూకా సహాయ కార్యదర్శి మనోహర్, మండల కార్యదర్శి నారాయణమ్మ, సీనియర్ నాయకులు రమణ, ముట్టాల శ్రీరాములు, రమణప్ప, నాయకులు కాసిం పీరా, వెంకటేష్, ప్రసాద్, మల రాయుడు, ధనరాజ్ తదితరులు పాల్గొన్నారు.

విడపనకల్లు: సిపిఐ సీనియర్ నాయకులు ఎంబీ చన్నరాయుడు, సిపిఐ మండల కార్యదర్శి రమేష్, సహయ కార్యదర్శి రామకృష్ణ, రైతు సంఘం నాయకులు నాగరాజు మండల తహశీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ అధికారులు వినతిపత్రం సమర్పించారు.

రాయదుర్గం: పంట నష్టపోయిన రైతులకు పరిహారాన్ని వెంటన అందించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు నాగార్జున, ఏపీ రైతు సంఘం నాయకులు దుర్గేష్ నాగరాజు, రుద్రప్ప, రామంజి, హనుమంతు, సీనప్ప, రమేష్ స్థానిక మండల రెవెన్యూ అధికారి మారుతీ ప్రసాద్ వినతి పత్రం సమర్పించారు.

గుంతకల్లు : రాష్ట్ర ప్రభుత్వం రైతాంగ సమస్యలను పరిష్కరించాలని బుధవారం గుంతకల్లు తాహసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాహసిల్దార్ సుబ్బలక్ష్మికి సిపిఐ రైతు సంఘం నాయకులు వినతి పత్రాన్ని సమర్పించారు. రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బి.గోవిందు,సిపిఐ నియోజవర్గం కార్యదర్శి వీరభద్రస్వామి సిపిఐ మండల కార్యదర్శి రాము రాయల్ ,రైతు సంఘం నాయకులు మక్బూల్ బాషా, సిపిఐ పట్టణ సహా కార్యదర్శి ఎస్ ఎండి గౌస్ ,సిపిఐ మండల సహాయ కార్యదర్శి రామాంజనేయులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు దేవేంద్ర, సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మురళీ కృష్ణ నాయకులు ఉమర్ భాష, సయ్యద్ బాషా,దౌల పాల్గొన్నారు.

శింగనమల: అతివృష్టితో ఖరీఫ్ లో నష్టపోయిన జిల్లా రైతులను అధుకోవాలని రైతుసంఘము ప్రధానకార్యదర్శి డీ.చిన్నప్ప యాదవ్, సిపిఐ మండల కార్యదర్శి తరిమెల రామాంజనేయులు సీనియర్ నాయకులు వెంకటరెడ్డి, నారప్ప, కొండపల్లి చంద్రశేఖర్ స్వరనాగప్ప, చెన్నప్ప, కుళ్ళాయప్ప, నాగబయన్న, తాతయ్య, కోనప్ప, మసూద్ వలి, భూసప్ప, రామాంజినేయిలు, ఈశ్వరమ్మ, కొండమ్మ తహశీల్దార్ కార్యాలయము దగ్గర నిరసన చేపట్టారు.

బుక్కరాయసముద్రం తహశీల్దార్ కార్యాలయం ముందు ఏపిరైతుసంఘం, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి టినారాయణస్వామి, సిపిఐ మండల కార్యదర్శి మర్రి స్వామి, రైతు సంఘం నియోజకవర్గ కార్యదర్శి బండి రామకృష్ణ, నాయకులు రాము, వృత్తిదారుల జిల్లా ప్రధాన కార్యదర్శి హరికృష్ణల, రాము, బండి రామకృష్ణ, హరికృష్ణ, వెంకటేశు, తిప్పయ్య, వెంకట శీనా అద్వర్యంలో బుధవారం ధర్నా నిర్వహించారు.

రాప్తాడు: రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎ. కాటమయ్య నాయకులు చలపతి భాష మౌలాలి, శ్రీనివాసులు ఖాదర్ బాషా తదితరులు తాహసిల్దార్ కార్యాలయం ఎదుట బుధవారం నిరసన వ్యక్తం చేసి ఆర్ఐ సునీతకు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు.

గుమ్మఘట్ట: పంట నష్టపోయిన రైతులకు పంట నష్ట పరిహారం ఇవ్వాలని బుదవారం మండల సీపీఐ నాయకులు తహశీల్దార్ కు వినతి పత్రం ఇచ్చారు.

సొంత నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం టౌన్: పుట్టి పెరిగి ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసే దిశగా ముందడుగు వేస్తున్నానని పారిశ్రామికవేత్త జీకే కృష్ణమూర్తి వెల్లడించారు. బుధవారం కళ్యాణదుర్గం పట్టణంలోని ఆరాధ్య దైవమైన అక్కమాంబ ఆలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వారు మాట్లాడుతూ అమ్మ వారి ఆశీస్సులతో కళ్యాణదుర్గం ప్రాంతా అభివృద్ధి లక్ష్యంగా అడుగులు వేస్తున్నానని అన్నారు .మాజీ మంత్రి రఘువీరారెడ్డి అభివృద్ధి లో కనీసం కొంతైనా చేసి వెనుకబడిన ప్రాంత రుణం తీర్చుకోవాలని దృఢ సంకల్పంతో పరిశ్రమలు ఏర్పాటు చేయాలని ఉందన్నారు. నిరుద్యోగ నిర్మూలనే ధ్యేయంగా చూడాలన్న లక్ష్యంతో పరిశ్రమకు శ్రీకారం చుట్టామన్నారు. ఇందులో భాగంగానే గోళ్ళ, బోరంపల్లి, నూతిమడుగు, పరిసర ప్రాంతాలలో వందల ఎకరాలలో భూమిని పరిశ్రమ కోసం అనుకూలంగా ఉంటుందా లేదా అన్నది నిపుణుల పరిశీలనలో తేలాల్సి ఉందని ఇందులో భాగంగా డిసెంబర్ 6 వ తారీఖున నిపుణుల బృందం ఆయా ప్రాంతాలను పరిశీలించేందుకు వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గోళ్ళ సర్పంచ్ కవితా బొజ్జన్న, జీకే యువసేన వీరేష్ యాదవ్ ఆర్కే రాజు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో హాజరు శాతం పెంచాలి

విశాలాంధ్రబ్యూరో-అనంతపురం: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల హాజరు వంద శాతం ఉండేలా చూడాలని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి సంబంధిత అధికారులను ఆదేశించారు. ఏ పాఠశాలను సందర్శించినా పది శాతం మందికి పైగా పిల్లలు స్కూలుకు రాలేదని సమాధానం వస్తోందన్నారు. హాజరు తక్కువగా కారణంగా ఒక్క విద్యార్థి కూడా అమ్మ ఒడి పథకానికి దూరం కాకుండా చూడాలన్నారు. కోవిడ్ తర్వాత పిల్లల్లో తగ్గిపోతున్న విద్యా ప్రమాణాలను పెంచాలన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి పెద్దవడుగూరు మండలం పర్యటనలో భాగంగా లక్షుమ్మపల్లి, క్రిష్టిపాడు జిల్లా పరిషత్ పాఠశాలలను సందర్శించారు. పాఠశాలల్లో నాడు-నేడు కింద మంజూరైన అదనపు తరగతి గదులను త్వరితగతిన నిర్మించాలని ఆదేశించారు. డిసెంబరులోగా సివిల్ వర్క్స్ పూర్తి చేసుకోవాలన్నారు. జిల్లా వ్యాప్తంగా రూ.15 కోట్ల మేరకు పెండింగ్ లో ఉన్న ఆరెఫ్ నిధులను వెంటనే ఖర్చు చేయాలన్నారు. మొదటి ఫేజ్ లో కల్పించిన మౌలిక వసతులను జాగ్రత్తగా నిర్వహించాలన్నారు. నేసే కాలనీలోని పీఎం ఆవాస్ యోజన కార్యక్రమం ద్వారా మంజూరైన ఇంటి నిర్మాణాలను పరిశీలించారు. ఇల్లు లేదని వినతి పత్రం ఇచ్చిన స్థానికులకు ఆహుడా పరిధిలోని ప్రాంతాల్లో ఇళ్ల మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. మిడుతూరు గ్రామంలో నిలిచిపోయిన చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రం పనులు పునః ప్రారంభించాలని కాంట్రాక్టరును ఆదేశించారు. జిల్లా కలెక్టర్ మండల పర్యటనలో అసిస్టెంట్ కలెక్టర్ ప్రశాంత్ కుమార్, ఆర్డీవో జె.రవీంద్ర, తహసీల్దార్ ఈరమ్మ , ఎంపీడీవో కుల్లాయి స్వామి, ఎంఈవో రాము తదితరులు పాల్గొన్నారు.

ఎస్వీఐటీలో పీసీబీ డిజైన్ అండ్ ఫ్యాబ్రికేషన్

విశాలాంధ్ర-రాప్తాడు: మండలంలోని హంపాపురం సమీపంలో ఉన్న ఎస్వీఐటీలో బుధవారం ఈసీఈ విభాగంలో పీసీబీ డిజైన్ అండ్ ఫ్యాబ్రికేషన్ వర్క్ షాప్ ను నిర్వహించారు. ప్రిన్సిపల్ డా.టి.సూర్యశేఖర రెడ్డి మట్లాడుతూ పీ సీ బీ సర్క్యూట్స్ ని సొంతంగా తయారు చేసుకునే విధానాన్ని నేర్పించామని, ఇలాంటి వర్క్ షాప్స్‌తో నూతన టెక్నాలజీలపై అవగాహన పెంపొందిచుకోవచ్చన్నారు. కరస్పాండెంట్ వీ.బీ.ఆర్.శర్మ, చైర్మన్ బీ.వీ.క్రిష్టారెడ్డి, వైస్ చైర్మన్ వెన్నపూస రవీంద్రరెడ్డి, సీ.ఈ.ఓ ఆనంద్ కుమార్, వైస్ ప్రిన్సి పల్ డా. ఎన్.ఏ.వీ ప్రసాద్ , ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

వాహనాలు వేలం

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో నేరాలలో పట్టుబడిన వాహనాలను 24వ తేదీ గురువారం ఎక్సైజ్ కార్యాలయం నందు వేలం వేస్తున్నట్లు ఉరవకొండ ఎక్సైజ్ శాఖ ఎన్ఫోర్స్మెంట్ ఇన్స్పెక్టర్ బి. మారుతీ రావు తెలిపారు. మధ్యాహ్నం 2:30 గంటలకు నిర్వహించే ఈ వేలం పాటల్లో పాల్గొనదలచినవారు 5 వేలు రూపాయలు డిపాజిట్లు చెల్లించాలన్నారు.

అభివృద్ధి, సంక్షేమం వైసీపీ ప్రధాన లక్ష్యం

విశాలాంధ్ర-రాప్తాడు: వైసీపీ అభివృద్ధి, సంక్షేమం రెండూ ప్రధాన లక్ష్యమని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి అన్నారు. మండలంలోని జి కొత్తపల్లి గ్రామంలో బుధవారం సాయంత్రం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం జగన్మోహన్ రెడ్డి అందరివాడు కాబట్టి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరిగిన ఎమ్మెల్యే ప్రభుత్వం వల్ల కల్గిన లబ్ధి ఏ మేరకు జరిగిందో వివరించి...ఆయా కుటుంబాలకు జరిగిన లబ్ధి పత్రాలను ఎమ్మెల్యే అందజేశారు. ఎంపీడీఓ సాల్మన్, కన్వీనర్ జూటూరు శేఖర్, యూత్ కన్వీనర్ చిత్రెడ్డి సత్తిరెడ్డి, సర్పంచ్ పి.చంద్రకళచిన్నకృష్ణారెడ్డి, హౌసింగ్ ఏఈ రామమూర్తి, ఏపీఓ రామకృష్ణారెడ్డి, ఎంపీటీసీ రాముడు, నాయకులు బాలకృష్ణారెడ్డి, మరూరు ఆది, జి.ప్రసాదరెడ్డి, నరసింహులు, రఘునాథరెడ్డి, తిరుపాల్ రెడ్డి, ఖాసీం, నిరంజనరెడ్డి, మాజీ ఎంపీటీసీ లక్ష్మివేంకటేశ్వరమ్మ, తాతిరెడ్డి, జనార్ధనరెడ్డి, పాల్గొన్నారు.

లాడ్జీలు తనిఖీ

విశాలాంధ్ర-గుంతకల్లు : కొంతమంది ఆకతాయిలు ఆలయ ప్రాంతాలను కూడా వదలకుండా ఆలయ సమీపంలోని ప్రైవేట్ లాడ్జిలను అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు పోలీసులకు సమాచారం రావడంతో హుటాహుటిన బుధవారం ఉదయం కసాపురం నెట్టికంటి ఆంజనేయస్వామి సమీపం లోని ప్రైవేట్ లాడ్జిలన్నిటిని కసాపురం పరిధి ఎస్ఐ గోపాలుడు సిబ్బంది తనిఖీలు చేశారు. అనంతరం కసాపురంలోని ప్రైవేట్ లాడ్జిల యాజమానులను స్టేషన్‌కు రప్పించి అవగాహన కల్పించారు. సీఐ మహేశ్వర్ రెడ్డి మాట్లా డుతూ పవిత్రమైన పుణ్యక్షేత్రం శ్రీ నెట్టికంటి ఆంజనే యస్వామి సమీప ప్రాంతంలో ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకూడదని సూచి ంచారు. అసాంఘిక కార్యకలాపాలు జరిగినట్లు తమ దృష్టికి వస్తే తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

సమస్యల పరిష్కారానికి చర్యలు

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ మేజర్ గ్రామపంచాయతీ 15 వ వార్డు పరిధిలో ఉన్న శివరామిరెడ్డి, చిట్టా, మరియు చర్చి కాలనీల లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకుంటున్నట్లు పంచాయతీ కార్యదర్శి గౌస్ సాహెబ్ తెలిపారు. బుధవారం వార్డు సభ్యులు వసికేరి మల్లికార్జునతో కలిసి ఆయన కాలనీలో పర్యటించారు. ఈ కాలనీలో వీధి దీపాలు, దోమల నివారణకు ఫాగింగ్, స్ప్రే పరిసరాల పరిశుభ్రత మరియు వివిధ అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాలని వార్డు సభ్యులు కార్యదర్శి దృష్టికి తీసుకొచ్చారు. స్పందించిన కార్యదర్శి కాలనీలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు అన్నిటిని కూడా దశల వారీగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కాలనీలో నెలకొన్న సమస్యలను తెలుసుకోవడానికి కార్యదర్శి రావడం పట్ల వార్డు సభ్యులు మల్లికార్జున కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు,గురువారం 24, నవంబర్ 2022

చట్ట ప్రకారం రైతులకు న్యాయం చేయండి

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: మండల పరిధిలోని రేగాటిపల్లి పంచాయతీ గ్రామంలో 15 సర్వే నంబర్లు 75 ఎకరాల భూమిలో 1976లో సబ్ డివిజన్ చేసి కొంతమంది కొనుగోలు చేయడం జరిగిందని, దాని ప్రకారం కొంతమంది అధికారులు భోగి లక్ష్మారెడ్డికి అనుకూలంగా బౌండరీలు ఏర్పాటు చేసి, మిగతా రైతులకు అన్యాయం చేస్తున్నారని బుధవారం ఆర్డీఓ తిప్పే నాయకు పరిటాల శ్రీరామ్ తో పాటు ఆ గ్రామ రైతులు వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం శ్రీరామ్ మాట్లాడుతూ ఈ అంశము న్యాయస్థానంలో అందరికీ న్యాయం జరిగే విధంగా చర్యలు చేపట్టాలని ఆర్డీవో ను కోరమని తెలిపారు. బౌండరీలు మార్చిన అక్కడ ఉన్న రైతులకు గల చీని చెట్లు, బొప్పాయి చెట్లు అన్నీ కూడా ఒకరికొకరు కి మారిపోతాయని, ఊరిలో ఉన్న చెట్లు వారికే ఉండే విధంగా బౌండరీలను ఏర్పాటు చేసి సర్వేను కొనసాగించి రైతులకు న్యాయం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి మేకల రామాంజనేయులు, పోతుకుంట లక్ష్మన్న, విజయ సారథి ,రాంపురం శీనా ,ముచ్చురాం కృష్ణయ్య, విజయ చౌదరి, తెలుగు యువత సుధాకర్, జంగం నర్సింహులు తోపాటు ఆ గ్రామ రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

గొర్రెల పెంపకం క్షేత్ర భూములలో లేఅవుట్ వేయడం దారుణం

విశాలాంధ్ర-పెనుకొండ: పట్టణంలో బుధవారం తెలుగుదేశం బి కే పార్థసారథి పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ పెనుకొండ సమీపంలో ఉన్న సమీపంలో ఉన్నగొర్రెల పెంపక క్షేత్రం భూమిని జగన్ లేఅవుట్ కింద మార్చి భూమి అమ్మకాలను తప్పుపడుతూ మాట్లాడారు. భవిష్యత్ తరాల కోసం ఈ భూమిని ఉపయోగించాలని, ప్రస్తుతం ఆ భూములపై ప్రభుత్వ కన్ను పడింది, రియల్ ఎస్టేట్ వ్యాపారం లాగా జగనన్న లే అవుట్ల కోసం అందులో 51.2 ఎకరాలను కేటాయించాలని నివేదికలో పంపారు. లేఅవుట్ పేరుతో భూమిని ఇచ్చుకుంటూ పోతే ఈ గొర్రెల పెంపక క్షేత్ర మనుగడకు ఇబ్బంది కలుగుతుందేమోనన్న భయం రైతుల్లో నెలకొంది. గొర్రెల పెంపక క్షేత్రంకు ఉన్న 578 ఎకరాల్లో వాణిజ్య అవసరాల కోసం ప్రభుత్వం కొంత భూమిని సేకరించడం మొదలుపెట్టింది. మెడికల్ కాలేజ్ నిర్మాణం కోసం అప్పట్లో 49 ఎకరాలను కేటాయించింది. ఇప్పుడు ప్రభుత్వం అందులో నుంచి 50 ఎకరాలను అవుడా ప్లాట్లు వేసి ప్లాట్లు అమ్మకం కోసం తమకు కేటాయించాలని కోరుతోంది. అనంతపూరం, సత్య సాయి జిల్లాలో దాదాపు 48 లక్షల గొర్రెలు, 9 లక్షల వరకు మేకలను పెంచుతూ రైతులు ఉపాధి పొందుతున్నారని లెక్కలు ఉన్నాయి. ఇంత భారీగా పశుసంపదన కలిగి ఉన్న ఈ జిల్లాలో వాటి పెంపకానికి ఉతం ఇచ్చేలా మరింత అభివృద్ధి కార్యక్రమాలు చేయవలసింది పోయి, ప్రభుత్వ లేఔట్ ల కోసం ఈ భూమిని కేటాయించడం పట్ల సర్వత్రా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

ప్రభుత్వ సేవలను ప్రజలకు అందించాలి

డివిజనల్ డెవలప్మెంట్ అధికారి శివారెడ్డి వెల్లడి

విశాలాంధ్ర-లేపాక్షి: రాష్ట్ర ప్రభుత్వం గ్రామ సచివాలయాల్లో అమలు చేసిన 545 సేవలను ప్రజలకు అందించే విధంగా పనిచేయాలని డివిజనల్ డెవలప్మెంట్ అధికారి టి.శివారెడ్డి పేర్కొన్నారు. బుదవారం ఉదయం స్థానిక మండల పరిషత్ కార్యాలయం నందు మండలంలోని పంచాయితీ కార్యదర్శిల్ను డిజిటల్ అసిస్టెంట్లు, వెల్ఫేర్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎల్డీఓ మాట్లాడుతు గ్రామ సచివాలయాల్లో అమలువుతున్న ఈ సేవలను ప్రజలకు తెలియజేయాలన్నారు. గ్రామ సచివాలయాల్లో రెవెన్యూ లాంటి కొన్ని సేవలు మాత్రమే చేస్తున్నారని, మిగిలిన సేవలు అందించడంలో విఫలమతున్నారని పేర్కొన్నారు. ముఖ్యంగా ఈ-క్రమ కింద ఒక్క దరఖాస్తు కూడా సచివాలయాల్లో చేయక పోవడం విచారకరమన్నారు.. ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ సేవలను ప్రజల తెలియజేసి అవగాహన కల్పించాలని, దీంతో గ్రామ సచివాలయాలకు ఆదాయం చేకూరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ నరసింహనాయుడు, ఈఓఆర్డి శివన్న పాల్గొన్నారు.

కేంద్ర మంత్రిని కలిసిన బీజేపీ నాయకులు

విశాలాంధ్ర-రొద్దం: శ్రీ భగవాన్ సత్యసాయి 97 జయంతిని సందర్భంగా కేంద్ర పర్యాటక మంత్రి కిషన్ రెడ్డి రాష్ట్ర బిజెపి అధ్యక్షులు సోమరాజు వీర్రాజు ను మండల బిజెపి నాయకులైన ఎన్ గోపాల్, టీ శంకర్, మహదేవ్, తిప్పేస్వామి, ప్రకాష్, మోహన్, రాజా తదితరులు పుట్టపర్తి ప్రశాంతి నిలయంలో కలిసి తన అభినందనలు తెలియజేశారు.

150 కర్ణాటక మద్యం పాకెట్లు స్వాధీనం

విశాలాంధ్ర-చిలమత్తూరు: మండల కేంద్రంలోని కొడికొండ చెక్ పోస్ట్ వద్ద బుధవారం సెబ్ అధికారులు వాహనాల తనిఖీ చేస్తుండగా గోరంట్ల మండలము సాములపల్లి గ్రామానికి చెందిన వ్యక్తి అక్రమంగా కర్ణాటక మద్యాన్ని తరలిస్తుండగా సెబ్ పోలీసులు అతని వద్ద నుండి 150 (90ఎంఎల్) హైవార్డ్స్ చీర్స్ విస్కీ టేట్రా ప్యాకెట్లలను స్వాధీన పరచుకోని తదుపరి చర్య నిమిత్తమై ముద్దాయిని మరియు సీజ్ చేయబడిన కర్ణాటక మద్యమును హిందూపురం సెబ్ స్టేషన్ వారికి అప్పచెప్పినట్టు కొడికొండ సెబ్ ఎస్సై ఓం సింహ తెలిపినారు. హెడ్ కానిస్టేబుల్ రవి కుమార్, రాజశేఖర్ కానిస్టేబుల్ ఆశ పాల్గొన్నారు.

పొంచి ఉన్న విద్యుత్ ప్రమాదం

విశాలాంధ్ర-అమడగూరు: స్థానిక మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలను బుధవారం ఉప సర్పంచ్ నవీన్ విద్యార్థులకు పెడుతున్న మధ్యాహ్న భోజనాన్ని ఆకస్మికతనికి చేశారు. పాఠశాలలో అనేక సమస్యలు ఉన్నాయని పాఠశాల భవనం ఒక పక్క కూలిపోయిందని, విద్యుత్ వైర్లు పాఠశాలలోని చెట్ల మీదే ఉన్నాయని, విద్యుత్ సరఫరా ఎల్లవేళలా ఉంటుందని, ఈ వర్షాకాలంలో విద్యార్థులకు ఎప్పుడైనా విద్యుత్ ప్రమాదం జరిగే అవకాశం ఉందని, విద్యార్థులు అటువైపు వెళ్లకుండా ఉండాలని, ఈ విషయాన్ని విద్యుత్ అధికారుల కు తెలియజేసి వెంటనే ముళ్ళ కంప చెట్లను తొలగించేలా చర్యలు చేపడతామని ఆయన పేర్కొన్నారు.

గుణాత్మక విద్యను వెలికి తీయాలి

విశాలాంధ్ర-బుక్కపట్నం: విద్యార్థులలో గుణాత్మక విద్యను వెలికి తీసే విధంగా అధ్యాపకులు తమ అభ్యసన సామర్థ్యాలను మెరుగుపరుచుకోవాలని రీజినల్ జాయింట్ డైరెక్టర్ వెంకట కృష్ణారెడ్డి తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని స్థానిక డైట్ కళాశాల ను ఆకస్మికంగా సందర్శించారు. కళాశాలలో రికార్డులను పరిశీలించి అనంతరం అధ్యాపకులతో మాట్లాడుతూ విద్యా ర్థులకు బోధన అందించాలని తెలిపారు. జిల్లా ఇన్చార్జ్ విద్యాశాఖ అధికారి మీనాక్షి , డైట్ కళాశాల ప్రిన్సిపల్ రామకృష్ణ పరిపాలన అధికారి వెంకట్ రెడ్డి, జిల్లా కోఆర్డినేటర్ సత్యసాయి ప్రసాద్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు..

ఉపాధ్యాయుడికి సన్మానం

విశాలాంధ్ర-కొత్తచెరువు: శాఖా గ్రంథాలయంలో కొత్తచెరువుకు చెందిన ఉపాధ్యాయుడు చంద్రబాబును గ్రంథాలయ అధికారి కే జయరామ్, డాక్యుమెంట్ రైటర్ సత్యనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈయన సత్యసాయి భక్తుల ద్వారా పలు పాఠశాలలకు గ్రంథాలయాలకు పేద విద్యార్థులకు వసతి సౌకర్యాలను వారి నుంచి ఆర్థిక సహాయాన్ని అందించి అక్కడ నెలకొన్న సమస్యలను పరిష్కరించారు. ఇందుకుగాను ఆయనను అభినందించారు. ఈ కార్యక్రమంలో అటెండర్ మునీరు, పాఠకులు పాల్గొన్నారు.

మహాసభకు విరాళం

విశాలాంధ్ర-పెనుకొండ: బుధవారం రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి సవిత స్వగృహమునందు సమావేశం నిర్వహించి 27వతేదీ ఆదివారం పుట్టపర్తిలో జరగ బోయే జిల్లా కురుబల ఐక్యత సమావేశానికై విజయవంతం చేయడానికి తనవంతుగా విరాళం కురుబ సంగం నాయకులకు అందచేసారు. ఆమెతో పాటుగా మాజీ జడ్పీటీసీ రాంపురం సర్పంచ్ శ్రీనివాసులు, సామకోటి ఆదినారాయణ, అడదాకులపల్లి మాజీ సర్పంచ్ ప్రసాద్ ,ద్వారారా మాంజనేయులు, నాగార్జున, ఆదినారాయణ, ఎజ్జె చెన్నప్ప, తలమర్ల కమ్మన్న ,ప్రభాకర్, శివానంద,రాము ,ఆది,బాలాజీ నాయకులు పాల్గొన్నారు.

రైల్వే స్టేషన్‌లో ఊయల ఏర్పాటు

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: పట్టణంలోని రైల్వే స్టేషన్లో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ప్రభుత్వం అభాగ్యుల కొరకు ఏర్పాటుచేసిన అభాగ్యులకు అమ్మ ఒడి ఉయ్యాల అనే కార్యక్రమంలో భాగంగా బుధవారం అక్కడ ఉయ్యాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సిడిపిఓ లక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన మహిళలకు ఈ ఉయ్యాల ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ ఉయ్యాల కార్యక్రమమును ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమ ఉద్దేశమును తెలుపుతూ.. వద్దనుకున్నా, వదిలించుకోవాలనుచున్న పిల్లలను, రోడ్డుపక్క కంప చెట్లలో పడవేయకుండా, క్షేమంగా ఉయ్యాల యందు బిడ్డను ఉంచవలెనని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైల్వే స్టేషన్ మేనేజర్ ,జిఆర్పి అండ్ ఆర్పిఎఫ్ సిఐలు, సిబ్బంది,ఐసిడిఎస్ సూపర్వైజర్స్ రాజేశ్వరి లతా కిరణ్, అంగన్వాడి టీచర్లు, హెల్పర్లు పాల్గొన్నారు

నూతన డీఎస్పీని కలిసిన సీపీఐ నాయకులు

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ కు నూతన డీఎస్పీగా హుస్సేన్ పీరా బాధ్యతలు చేపట్టిన అనంతరం బుధవారం సిపిఐ డివిజన్ కార్యదర్శి శ్రీ రాముల నేతృత్వంలో పోలీస్ డివిజన్ కార్యాలయం నందు మర్యాదపూర్వం కలిసి చిరు సత్కారాన్ని చేసిన సిపిఐ నాయకులు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు నరసింహా, వెంకట్ రాముడు, వెంకటేశులు, జాఫర్ తదితరులు పాల్గొన్నారు.

పకడ్బందీగా ఇంటింటా సర్వేను నిర్వహించండి

విశాలాంధ్ర - అగళి: మండలంలోని అన్ని గ్రామల్లోనూ ఇంటింటా సర్వే పక్కడబందీగా నిర్వహించాలని తహసిల్దార్ జిలాని, ఎంపిడిఓ శ్రీనివాస్ రావు సూచించారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులకు, రెవిన్యూ కార్యదర్శులు, ఇంజనీర్ అసిస్టెంట్లు, సర్వేయర్లకు స్వమిత స్వచ్ఛ త భూహక్కు పై శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ ప్రతి ఇంటిని కొలతలు తీసి రికార్డు లో పొందుపరచలన్నారు. సర్వే పూర్తి అయిన తరువాత డ్రోన్ తో సర్వే చేయించి మీరు చేసిన సర్వే డ్రోన్ సర్వే ఒకేలా వస్తే సదరు ఇంటి యజమానికి ఓనర్ షిప్ సర్టిఫికెట్ ఇవ్వడం జరుగుతుందన్నారు. జిల్లా స్థాయిలోనే అగళి మండలాన్ని ప్రథమస్థానంలో నిలపడానికి ప్రతి ఒక్కరూ సమన్వయం తో పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ ఓ ఆర్ డీ పద్మ, పంచాయతీ కార్యదర్శులు వేణుగోపాల్, ఫణి రాజు, రెవిన్యూ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

పవన్ కళ్యాణ్ పై నోరు పారేసుకోవడం పద్ధతి కాదు

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సహనం కోల్పోయి జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పై నోరు పారేసుకోవడం సరైన పద్ధతి కాదని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా బుధవారం సాయంత్రం వారి స్వగృహంలో విలేకరులతో మాట్లాడుతూ మీ వైయస్సార్ పార్టీ రౌడీల, దొంగల పార్టీ అని దోచుకోవడం తప్ప అభివృద్ధి కనపడదని తెలిపారు. రాష్ట్రంలో ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వస్తుండడంతో అది చూసి ఓర్వలేక సహనం కోల్పోయి పవన్ కళ్యాణ్ పై నోరు పారేసుకోవడం జరుగుతోందన్నారు. ప్రతిపక్షాలపై జనసేన పార్టీపై విమర్శలు చేయడం ఆయనకి పరిపాటి అయ్యిందని తెలిపారు. అంతేకాకుండా జనసేన పార్టీని రౌడీషీన అని విమర్శించడం ముఖ్యమంత్రికి తగదని హితవు పలికారు. రాష్ట్రంలో రౌడీయిజం దందాలు అక్రమాలు దౌర్జన్యాలు చేస్తున్నది ఎవరో రాష్ట్ర ప్రజలు గుర్తించడం జరిగిందన్నారు. కౌలు రైతులకు భరోసా ఇచ్చి లక్ష రూపాయలు ఆర్థిక సహాయం చేయడం కరోనాకాలంలో జనసేన నాయకులు కార్యకర్తలు సేవా కార్యక్రమాలు జనసేన పార్టీ చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో రోడ్లన్నీ గుంతల మయంగా మారి ప్రయాణించడానికి ప్రజలు నరకయాతన చేస్తున్నారని వీటిని సోషల్ మీడియాల ద్వారా ప్రజలకు తెలియజేయడం జనసేన పార్టీ చేస్తుందన్నారు. అబద్ధాలు కుతంత్రాలు మానుకొని రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడం ముఖ్యమంత్రి నేర్చుకోవాలని హితవు పలికారు. మైనారిటీలకు కల్లిపొల్లి మాటలు చెప్పి వారి ఓట్లు వేయించుకొని వారికి వచ్చే పథకాలు అన్ని రద్దు చేయడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు. ఇకనైనా ముఖ్యమంత్రి ప్రజల కష్టనష్టాలు తెలుసుకొని రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడపాలని తెలిపారు.

గొర్రెల కాపరులను ఆదుకుంటాం

విశాలాంధ్ర-కొత్తచెరువు: ప్రభుత్వపరంగా అన్ని విధాల గొర్రెల కాపరులను ఆదుకుంటామని హిందూపురం ఎంపీ గోరంట్ల మాధవ్ పుట్టపర్తి ఎమ్మెల్యే డి శ్రీధర్ రెడ్డి తెలిపారు. మంగళవారం సాయంకాలం లోచర్ల గ్రామానికి చెందిన నారాయణ లక్ష్మీనారాయణ, రామాంజి లోచర్ల సమీపాన రైల్వే ట్రాక్ వద్ద గొర్రెలను మేపుతుండగా బెంగళూరు నుండి కాచిగూడ రైలు ప్రశాంతి నిలయా రైల్వే స్టేషన్ కు వెళుతుండగా రైలు గొర్రెలను ఢీకొనడంతో 120 గొర్రెలు మృతి చెందాయి. దాదాపు 12 లక్షల రూపాయల వరకు నష్టం వాటిల్లిందని, తమను ఆదుకోవాలని, బాధితులు వారిని కోరారు. తాహసిల్దార్ రామాంజనేయరెడ్డి, పశు సవర్తక ఏ డి పాటిల్ మల్లేష్ గౌడ్, మండల కన్వీనర్ జగన్మోహన్ రెడ్డి, ఎంపీపీలు గాయత్రి రెడ్డప్ప రెడ్డి, పుట్టపర్తి ఎంపీపీ రమణారెడ్డి, వైస్ ఎంపీపీ గంగరాజు, వైసిపి రాష్ట్ర నాయకులు విజయభాస్కర్, సర్పంచ్ గంగులమ్మ, వైసీపీ నాయకులు నారాయణస్వామి, వాల్మీకి శంకర్, శ్యాంసుందర్ రెడ్డ, లోచర్ల రాజారెడ్డి పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే గుడ్ మార్నింగ్

విశాలాంధ్ర-ముదిగుబ్బ: సమస్యల పరిష్కారం కోసమే గుడ్ మార్నింగ్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పేర్కొన్నాడు. బుధవారం మండల పరిధిలోని మర్తాడు గ్రామంలో గుడ్ మార్నింగ్ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మర్తాడు గ్రామంలో వీధి వీధి తిరుగుతూ సమస్యలు తెలుసుకున్నారు. ఎంపీపీ ఆదినారాయణ యాదవ్, నాయకులు నారాయణరెడ్డి, జడ్పీటీసీ, శ్రీ తిరుమల సేవే నాయక్ ఎంపీటీసీలు, సర్పంచులు, ప్రజలు పాల్గొన్నారు.

సత్యసాయి బాబా దేశానికే ఆదర్శం

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: పుట్టపర్తి సత్యసాయి బాబా దేశానికి ఆదర్శమని తెలుగు సాంస్కృతిక మండలి వ్యవస్థాపకులు ప్రసన్నకుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా బుధవారం నాడు పుట్టపర్తి శ్రీ సత్య సాయి బాబా 97వ జన్మదిన వేడుకల సందర్భంగా దాదాపు 2,500 మందికి అన్నదాన కార్యక్రమాన్ని వారు నిర్వహించారు. ప్రతి సంవత్సరము ఈ కార్యక్రమాన్ని కొనసాగించడం మాకు ఎంతో సంతోషంగా ఉందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ప్రతినిధులు కృష్ణమూర్తి, రమేష్ బాబు, రామకృష్ణ, యోగా అసోసియేషన్ సభ్యులు, మాగలూరు అశ్వత్ నారాయణ సత్రశాల అశ్వత్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ప్రణవసాయి ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో

ధర్మవరంటౌన్: పట్టణంలోని కాగితాల వీధిలో గల ప్రణవసాయి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో ప్రిన్సిపాల్ కృష్ణ కిషోర్ ఆదిలక్ష్మిలా ఆధ్వర్యంలో విద్యార్థులు తల్లిదండ్రుల నడుమ పుట్టపర్తి సత్యసాయిబాబా వారి 97వ జన్మదినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా సత్యసాయి బాబా చిత్రపటానికి వివిధ పూలమాలలతో చక్కగా అలంకరించిన వైనం అందరిని ఆకట్టుకుంది. అనంతరం కేకు కట్ చేసి వారు దేశానికి చేసిన సేవలను కొనియాడారు. అదేవిధంగా పట్టణంలోని లయోలా ఇంగ్లీష్, తెలుగు మీడియం ఉన్నత పాఠశాలలో కూడా సత్యసాయి బాబా జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. అక్కడ కూడా బాబా చిత్రపటానికి పూలమాలలు వేసి సత్యసాయి భజనలను చేశారు. ప్రిన్సిపాల్ శంకర్ నారాయణ, పాఠశాలల విద్యార్థులు ,జిల్లా బాలవికాస్ కోఆర్డినేటర్ ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. తదుపరి మండల పరిధిలోని పోతుల నాగేపల్లి మండల ప్రాథమికోన్నత పాఠశాల లో సత్య సాయి బాబావారి జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఏపీ ఉపాధ్యాయ సంఘం జిల్లా కోశాధికారి అన్నం అరవింద్ ఉపాధ్యాయులు రమేష్ చలపతి జయప్రద సచివాలయ సిబ్బంది గ్రామ పెద్దలు, విద్యార్థులు పాల్గొన్నారు.

కొనసాగుతోన్న గడపగడపకు ప్రభుత్వం

విశాలాంధ్ర-పరిగి: గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం పరిగి మండలంలో కొనసాగుతోంది. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం లో భాగంగా నేడు పెనుగొండ నియోజకవర్గం పరిగి మండలంలోని హెూన్నంపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ని హెూన్నం పల్లి, ఎస్ జంగాలపల్లి, కే సర్నాపురం గ్రామాలలో ఎమ్మెల్యే శంకర్ నారాయణ పర్యటించారు. గ్రామాలలో ఎమ్మెల్యే శంకరనారాయణ కు కార్యకర్తలు, ప్రజలు అపూర్వ ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రజలకు ఈ క్రాప్ నమోదు ధ్రువీకరణ పత్రాలను ఎమ్మెల్యే శంకరనారాయణ అందజేశారు. అనంతరం అంగన్వాడి కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు వైయస్సార్ సంపూర్ణ పోషణ ప్లస్ కిట్లను అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే శంకర్నారాయణ మాట్లాడుతూ గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా నవరత్న పథకాలు వివరిస్తూ లబ్ధి పొందని వారికి తగిన కారణాలను సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కారం చూపుతూ ముందుకు కొనసాగారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ, స్థానిక సర్పంచ్, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, డీలర్లు, అధికారులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రాగి పంట దిగుబడి అంచనా

విశాలాంధ్ర - అగళి : మండలపరిధిలోని ఇనగలూరు రావుడి గ్రామ పంచాయతీలో బుధ వారం రాగి మొక్కజొన్న పంట దిగు బడిని అధికారులు అంచనా వేశారు. 5 మీటర్లు పొడవు 5 మీటర్లు వెడల్పు విస్తీర్ణం లో రాగి మొక్కజొన్న పంటలను అంచనా వేసినట్లు మండల వ్యవసాయ అధికారి శేఖర్ నాయక్ తెలిపారు. ప్రతి రైతు తప్పనిసరిగా ఈకేవైసిని చేయించు కోవాలన్నారు. ఈకేవైసి చేయించుకోకపోతే ప్రభుత్వం నుంచి వచ్చే ఇన్ పుట్ సబ్సిడీ కానీ, ఇన్సూరెన్స్ కానీ వర్తించదన్నారు. ఆయా రైతు భరోసా కేంద్రంలో జాబితాను ప్రదర్శించమన్నారు. మండల సహాయ గణాంకాల అధికారి, ఆర్ బికే ఇంచార్జ్ లు, వీఆర్వో , వాలంటీర్ సర్పంచ్ రైతులు పాల్గొన్నారు.

అన్నదానానికి బియ్యం వితరణ

విశాలాంధ్ర-కదిరి: పట్టణంలో వెలసిన అయ్యప్ప స్వామీ ఆలయంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమం కోసం ముదిగుబ్బ సబ్ ఇన్స్పెక్టర్ హేమంత్ కుమార్ 60బస్తాల బియ్యం వితరణ చేశారు.బుదవారం స్థానిక అయ్యప్ప స్వామీ ఆలయంలో మాట్లాడుతూ శ్రీ అయ్యప్ప స్వామి సేవా సమితి ఆద్వర్యంలో జరుగుతున్న 60 రోజుల అన్నదాన కార్యక్రమానికి తన వంతు సాయం చేసినట్లు తెలిపారు. కార్యక్రమంను ఒక యజ్ఞంలా చేస్తున్న శ్రీ అయ్యప్ప స్వామి సేవా సమితి సభ్యులను అభినందించారు.

శరవేగంగా రోడ్డు విస్తరణ పనులు

విశాలాంధ్ర-సోమందేపల్లి: మండల కేంద్రంలోని ఎన్టీఆర్ సర్కిల్లో రెండు నెలలగా జరుగుతున్న రోడ్డు విస్తరణలో భాగంగా అక్రమ కట్టడాలు కూల్చి వేత బుధవారం అధికారుల సమక్షంలో శరవేగంగా జరుగుతున్నాయి. రోడ్డు విస్తరణ నేపథ్యంలో ఆర్టీసీ బస్సులు గ్రామం యందు పోకపోవడంతో ప్రయాణికులు పలు ఇబ్బందులు గురవుతున్నారన్న నేపథ్యంలో బుధవారం తహశీల్దార్ మురళీకృష్ణ,ఈఓఆర్డీ నాగరాజ్ రావ్,రెవిన్యూ సిబ్బంది. ఎయస్ ఐ మురళి,ఫైర్ సిబ్బంది, తదితర అధాకారుల నడుమ రోడ్డు విస్తరణలో భాగంగ పలు వాణిజ్య సముదాయ రూములు, గృహాలు ను జెసిబి హిటాచి వాహనాలతో తొలగింపు జరుగుతోంది. అయితే కొందరు భవన యజమానులు మా భవనాలు కూల్చి వేయకూడదని న్యాయస్థానం ఆశ్రయించి స్టే తెచ్చుకున్నమని అయినా కూడా అధికారులు భవనాలు కూల్చి వేయడంపై తీవ ఆగ్రహం వ్యక్తం చేశారు.

కమ్మవారి పల్లిలో 'బస్తీ సంపర్క్'

విశాలాంధ్ర-గోరంట్ల: భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గుడిసె దేవానంద్ పిలుపు మేరకు బస్తీ సంపర్క్ అభియాన్ 2022 లో భాగంగా రాష్ట్రంలో 5000 ఎస్సీ కాలనీలో వీధి సభలు నిర్వహించే కార్యక్రమంలో భాగంగా గోరంట్ల మండలం కమ్మవారి పల్లి గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు ఏ రామకృష్ణ, రాయలసీమ ఎస్సీ మోర్చా ఇంచార్జ్ ఆనంద్, అశోక్, జిల్లా కార్యదర్శి వెంకటరమణ, ఓబీసీ మోర్చా గోరంట్ల మండల అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శంకర్ రెడ్డి, మైనార్టీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి నజురుల్ల, ఖాగేంద్ర, వెంకటాచలం, మహదేవ్ హనుమంత్ యాదవ్, బండారు నాగప్ప, నరేష్, అచ్చు వెంకటేష్, లక్ష్మారెడ్డి, నటరాజ్ మరియు మండల బిజెపి నాయకులు పాల్గొన్నారు.

అన్నదాన కార్యక్రమానికి విశేష స్పందన

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: పట్టణంలోని శివానగర్లో గల శ్రీ బచ్చు నాగంపల్లి కాశీ విశ్వనాథ స్వామి దేవాలయంలో కార్తీకమాసం సందర్భంగా బుధవారం అన్నదాన కార్యక్రమానికి విశేష స్పందన రావడం జరిగిందని ఆలయ అభివృద్ధి కమిటీ పెన్నెం గోపీనాథ్, రెడ్డిపల్లి రామచంద్ర తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి దంపతులతో పాటు మున్సిపల్ చైర్మన్ లింగం నిర్మల, వైస్ చైర్మన్ భాగ్యలక్ష్మి పాల్గొన్నారు. తొలుత అర్చకులు పూర్ణ కుంభంతో ఎమ్మెల్యే దంపతులను స్వాగతించారు. అనంతరం ఎమ్మెల్యే పేరిట ప్రత్యేక పూజలను అర్చకులు నిర్వహించిన తర్వాత, ఆలయ విశేషాలను, సమస్యలను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. తదుపరి అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్యే దంపతులతో పాటు చైర్మన్, వైస్ చైర్మన్లు వారి చేతులమీదుగా భక్తులకు అన్నదానం చేశారు. అనంతరం పెనం గోపీనాథ్ రెడ్డిపల్లి రామచంద్రాలు మాట్లాడుతూ పట్టణంలో వెలిసిన ఈ దేవాలయం అతి పురాతనమైనదని ఎంతోమంది భక్తాదుల యొక్క కోరికలను తీరుస్తూ ప్రసిద్ధిగాంచిన దేవాలయంలో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టదలిచామని తెలిపారు. కార్తీక మాసంలో ప్రతిరోజు స్వామివారికి విశేష పూజలతోపాటు ద్రవ్యములచే అభిషేకములు కూడా నిర్వహిస్తున్నామని వారు తెలిపారు. అన్నదాన కార్యక్రమానికి దాదాపు 5,000 మందికి పైగా భక్తాదులు పాల్గొని స్వామి వారి ఆశీస్సులను పొందడం పట్ల కూడా వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ గద్దం రంగా, ఇతర కౌన్సిలర్లు జయరాం రెడ్డి, బ్రహ్మాచారి, కాచర్ల అంజి, మాజీ కౌన్సిలర్ ఉడుముల రామచంద్ర తోపాటు దేవస్థాన అభివృద్ధి కమిటీ సభ్యులు కూడా పాల్గొన్నారు.

అభివృద్ధి గురించి మాట్లాడే నైతిక హక్కు జనసేన నాయకులకు లేదు

విశాలాంధ్ర-గోరంట్ల: అమ్మతిభ్రమించి జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ రాష్ట్రంపై పడ్డారని ఆయన బాటలోనే జనసేన నాయకులు కూడా గ్రామాలపై పడి లేనిపోని రాజకీయాలు చేస్తూ ప్రజలను మభ్య పెట్టే ప్రయత్నాలు చేస్తున్నారని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో తెలిపారు, అదేవిధంగా మండలం లోని పెరుమాళ్ళపల్లి గ్రామానికి రహదారిలేదని వాస్తవాలు తెలియకుండా అక్కడికి వెళ్లడం ప్రభుత్వంపై బురద చల్లడం సిగ్గుచేటు అన్నారు, ఒక మాజీ మంత్రిగా మాజీ ఎంపీగా గోరంట్ల మండల వాసిగా గత 30 ఏళ్లకు పైగా రాజకీయ చరిత్ర కలిగిన నిమ్మల క్రిష్టప్ప స్వగ్రామమైన పెనుమళ్ళపల్లికి గత 30 ఏళ్లలో వేయని రోడ్డును ప్రస్తుతం గత మూడేళ్లుగా అధికారంలోకి చేపట్టిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెనుకొండ శాసనసభ్యులు మాల గుండ్ల శంకర నారాయణ రోడ్డు వేయడానికి అధికారులతో మాట్లాడి చర్యలు చేపట్టారని, అయితే తీవ్ర వర్షాభావ పరిస్థితుల వల్ల కాంట్రాక్టర్ రోడ్డు వేయడం ఆలస్యమైందని వాస్తవాలు తెలియకుండా విద్యార్థులతో ధర్నా చేయించి అనవసర చిల్లర రాజకీయాలు చేస్తున్నారని ఇలాంటి రాజకీయాలు చేయడం పట్ల వైసిపి నాయకులు తీవ్రంగా ఖండించారు. మండల కన్వీనర్ లక్ష్మీ నరసప్ప, పట్టణ కన్వీనర్ ధనారెడ్డి, జిల్లా సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ పాటూరి శంకర్ రెడ్డి, జడ్పీ కోఆప్షన్ సభ్యులు డాక్టర్ భాషా, ఉప సర్పంచ్ రాజారెడ్డి, మండల అగ్రి అడ్వైజరీ కమిటీ చైర్మన్ పోతుల రామకృష్ణారెడ్డి, సర్పంచులు అశ్వర్థరెడ్డి, ప్రభాకర్ రావు, వాసుదేవ నాయక్, ఎంపీపీ ప్రమీల భర్త మూర్తి, వైస్ ఎంపీపీ రామలక్ష్మమ్మ భర్త సత్యనారాయణ, వైసిపి నాయకులు సుధాకర్ రెడ్డి, రంగారెడ్డి, వీరనారాయణరెడ్డి, అంగడి నారాయణరెడ్డి, సుధాకర్ రెడ్డి, కరావులపల్లి శంకర్ రెడ్డి, వెంకటేష్, నాగరాజు ఓబుల కుమార్, ఎంపీటీసీ సోమశేఖర్ గంగోలి తదితరులు పాల్గొన్నారు.